క్లుప్తంగా

మేము సిద్ధం..మా బూత్ సిద్ధం!



చందవరంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దొనకొండ: మండలంలోని చందవరం ఎస్సీ పాలెం 1,2,3 బూత్‌ల్లో వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం మేము సిద్ధం..మా బూత్ సిద్ధమంటూ ఇంటింటా ప్రచారం చేశారు. జగనన్న ఈ 5 సంవత్సరాల్లో మీ కుటుంబానికి అందించిన సంక్షేమం, అభివృద్ధిని గుర్తు చేసుకోండని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాదరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి మీ పవిత్రమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయు రెడ్డి, గుంటు పోలయ్య, వజ్రగిరి సాలోమన్, బండారు రాజు, దగ్గుల వెంకటేశ్వరరెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం



మద్యం బాటిళ్లతో సెబ్ అధికారులు

మార్కాపురం రూరల్: మండలంలోని వేముల కోట గ్రామంలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. నిందితుడు దూదేకుల ఖాశీంవలిని అరెస్టు చేసినట్లు చెప్పారు.

విద్యతో ఏదైనా సాధించవచ్చు



విద్యార్థులతో అధ్యాపకులు

దొనకొండ: పోటీ ప్రపంచంలో విద్యతో ఏదైనా సాధించవచ్చని శ్రీ గౌతమి విద్యా సంస్థల డైరెక్టర్ నాగేంద్రబాబు తెలిపారు. బుధవారం స్థానిక గౌతమీ డిగ్రీ కళాశాల 2021–24 బ్యాచ్ ఫేర్‌వెల్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు రానున్న పరీక్షల్లో బాగా రాసి మంచి మార్కులతో విజయం సాధించాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు పంపిణీ చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ గోపి, అడ్మిన్ పి.ఎఫ్రాయిమ్, అధ్యాపకులు రమేష్, వెంకటేశ్వరరెడ్డి, దేవదానం పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయండి



మాట్లాడుతున్న డీఎస్పీ బాలసుందరరావు

మార్కాపురం రూరల్: ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని మార్కాపురం డీఎస్పీ బాలసుందరరావు సూచించారు. బుధవారం మార్కాపురం మండలంలోని పెద్దనాగులవరం గ్రామంలో కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఘర్షణలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కాపురం సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్సై వెంకటేశ్వర నాయక్, బీఎస్ఎఫ్ జవాన్లు, ఏపీఎం రమేష్, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యే కంచి కామకోటి పీఠం లక్ష్యం



పూజలు నిర్వహిస్తున్న ట్రస్టు సభ్యులు

పొదిలి రూరల్: వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కంచి కామకోటి పీఠం ఉద్దేశమని ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు. బుధవారం పొదిలి మండలంలోని ఓబులక్కపల్లి గ్రామ సమీపంలో కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన విద్యాలయంలో సీబీఎస్ఈ బిల్డింగ్ గృహ ప్రవేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఓబులక్కపల్లిలో దాదాపు రూ.30 కోట్లతో పాఠశాల పనులు శరవేగంగా సాగుతున్నాయని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

కేజీబీవీలో దరఖాస్తులకు ఆహ్వానం

కొమరోలు: మండలంలోని రాజుపాలెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొత్త అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కస్తూరిబా విద్యాలయం ప్రిన్సిపాల్ రోజ్ సులోచన తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరానికి 6, 11 తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరంలో 40 సీట్లు (ఎంపీసీ) అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఏప్రిల్ 5వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఇంటింటా సంక్షేమ లబ్ధి

- ప్రజలకు మేలు చేశాం.. మరోమారు దీవించండి
- వైఎస్సార్ సీపీ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా విజ్ఞప్తి



ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు, పక్కన కృష్ణ, ఇతర నాయకులు

మార్కాపురం: రాష్ట్రంలో అర్హులందరికీ గడిచిన 58 నెలల్లో సంక్షేమ పథకాల ద్వారా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లబ్ధి చేకూర్చిందని, మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని మరోమారు ఓటు వేసి దీవించాలని ఆ పార్టీ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు కోరారు. బుధవారం ఉదయం పట్టణంలోని కొండారెడ్డి కాలనీలో ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేద, మధ్య తరగతి ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజల అభిమానం చూస్తుంటే వైఎస్ జగన్ మరోమారు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ షంషేర్ అలీబేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, పార్టీ నేతలు గుంటక వెంకటరెడ్డి, డాక్టర్ కనకదుర్గ, షెక్షావలి, కరీముల్లా, పానుగంటి మురళీ, చెంచిరెడ్డి, సుంకన్న, బుశ్శెట్టి నాగేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ మీరావలి, పత్తి కృష్ణ, రఘుపతి శివ, నజీర్ అహ్మద్, సిరాజ్, దొడ్డ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పొత్తులతో కాదు ప్రజాభిమానంతో గెలుస్తాం



బొడిచర్లలో మాట్లాడుతున్న జంకె వెంకటరెడ్డి

- ఏపీఐఐసీ చైర్మన్ జంకె

మార్కాపురం రూరల్: రాష్ట్రంలో ఎన్ని పార్టీలు కలిసొచ్చినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదే విజయమని ఏపీఐఐసీ చైర్మన్, జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి పేర్కొన్నారు. మార్కాపురం మండలంలోని బొడిచర్ల గ్రామ పంచాయతీలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు, పవన్‌కు గెలిచే దమ్ములేక పొత్తులు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి, సంక్షేమాలతో సీఎం వైఎస్ జగన్ ప్రజాభిమానాన్ని చూరగొన్నారన్నారు. మరోసారి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకుంటే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, సర్పంచ్ ఎం.కోటేశ్వరి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, కోఆప్షన్ సభ్యులు రఫీ, పార్టీ నాయకులు పి.చెంచిరెడ్డి, పంబి వెంకటరెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, జేసీఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతల నివాళి



నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దర్శి: నగర పంచాయతీలో పని చేస్తున్న ఇత్తడి సామ్యేల్ బుధవారం మృతి చెందాడు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆదేశాల మేరకు మృతుడి కుటుంబ సభ్యులను ఆ పార్టీ నాయకులు పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, కొడవటి జాన్, ఇత్తడి సామ్యేల్, సుశీలప్రతాత్, బ్రహ్మయ్య, ఎదురు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ అంజనేయులు

ముండ్లమూరు: వాహనదారులు ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరించారు. స్థానిక దర్శి –అద్దంకి ప్రధాన రహదారిలో బుధవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను అతిక్రమించి అధికంగా నగదు తరలిస్తే సీజ్ చేస్తామన్నారు. అందుకు సంబంధించిన సరైన ఆధారాలు చూపించాల్సి ఉంటుందన్నారు. నిషేధిత వస్తువులు వాహనాల్లో తరలిస్తే వాహనదారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలి



అవగాహన ర్యాలీ చేస్తున్న మెప్మా సిబ్బంది

గిద్దలూరు రూరల్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మెప్మా సిటీ మిషన్ మేనేజర్ అందుగుల ప్రసాద్ అన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు పట్టణంలోని మెప్మా కార్యాలయంలో బుధవారం ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెప్మా పరిధిలో ఉన్న స్వయం సహాయక సంఘం సభ్యులు, వారి కుటుంబ సభ్యులు ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ఓటరుకు సంబంధించిన ప్రతిజ్ఞ చేసి అనంతరం పట్టణంలోని పలు వీధుల్లో అవగాహన ర్యాలీ చేశారు. పోలింగ్ శాతం పెంచేందుకు ప్రయత్నించాలన్నారు. పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బెల్లం రమాదేవి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎస్.మైమున్నిసా, మెప్మా సిబ్బంది వేణుగోపాలరావు, ఎస్ఎల్ఎఫ్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

నోరు పరిశుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం



ఓరల్ డే ర్యాలీని ప్రారంభిస్తున్న డాక్టర్ తిరుమలరావు

ఒంగోలు టౌన్: నోరు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని, లేకపోతే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతాయని స్థానిక సర్వజన ఆస్పత్రి (జీజీహెచ్) దంతవైద్య విభాగం అధిపతి డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. ప్రపంచ ఓరల్ హెల్త్ డేని పురస్కరించుకుని బుధవారం నగరంలోని మంగమూరుడొంకలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోటిలో వేలాది బ్యాక్టీరియాలు ఉంటాయని, నోటిని తరచూ శుభ్రం చేసుకోకపోతే శరీరంలోకి ప్రవేశిస్తాయని తెలిపారు. పొగాకు ఎక్కువగా వాడటం వలన రక్తం చెడిపోతుందని, క్యాన్సర్, గుండెజబ్బులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ తిరుమలరావు మాట్లాడుతూ పొగ తాగడం అనే అలవాటు అనేక మందిలో ఇంకా కొనసాగుతుందని, పిల్లల ఎదుట పెద్దలు పొగతాగడం వలన వారికి తెలియకుండా పిల్లలు కూడా అలవాటు పడుతున్నారని అన్నారు. పొగతాగడం, పొగాకు నమలడం, గుట్కాల వలన క్యాన్సర్ సోకే ప్రమాదం హెచ్చుగా ఉంటుందన్నారు. జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డా.భగీరథి మాట్లాడుతూ పిల్లలకు రోజుకు రెండు సార్లు దంతాలను శుభ్రం చేసుకునే అలవాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సత్యశ్రీ, ప్రేమ, వినోద్, గీత, హిమబిందు, అభిజిత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ

కంభం: రెగ్యులర్ పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని మండల విద్యాశాఖాధికారి మాల్యాద్రి అన్నారు. పట్టణంలోని పరీక్ష కేంద్రాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు తీసుకుంటామని సిబ్బందికి సూచించారు.

ఓపెన్ పరీక్షలు పరిశీలించి జిల్లా పరిశీలకుడు

మండలంలోని రావిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఏపీ ఓపెన్ ఇంటర్ పరీక్ష కేంద్రంలో జోరుగా కాపీలు జరుగుతున్నాయని మీడియాలో కథనాలు వచ్చిన నేపథ్యంలో బుధవారం జిల్లా పరీక్షల నిర్వహణ ఆధికారి, పరిశీలకుడు ప్రసన్నకుమార్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రం తనిఖీ అనంతరం కంభం మండల విద్యావనరుల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహిస్తున్నామని సమాచారం ఇచ్చిన అధికారులు సమావేశం నిర్వహించకుండానే రావిపాడు నుంచే వెళ్లిపోవడం విమర్శలకు తావిస్తోంది.

లెక్కలు పక్కాగా ఉండాలి

యర్రగొండపాలెం: ఎన్నికల్లో అభ్యర్థులు ఖర్చుపెట్టే లెక్కలు పక్కాగా ఉండాలని, ఆ ఖర్చులకు తగిన ఆధారాలు సేకరించాలని జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనర్స్ పి.విశ్వేశ్వరరావు, ఎల్.శంకర్‌నారాయణరెడ్డి, రిటర్నింగ్ అధికారి పి.శ్రీలేఖ సూచించారు. బుధవారం స్థానిక బీఆర్ అంబేడ్కర్, బాబూజగ్జీవన్‌రాం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల అధికారుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థులు ఖర్చు చేయాల్సి ఉందని, అంతకు మించి ఖర్చు పెడితే వారిపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను మభ్యపెట్టే అభ్యర్థులను గుర్తించి వారిపై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేయాలని, అందుకు సంబంధించిన వీడియోలు సేకరించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో నియోజకవర్గంలోని 5 మండలాల తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలవండి



పొదిలి 5వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కృష్ణ చైతన్య

పొదిలి రూరల్: ప్రజా సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు అన్నా కృష్ణ చైతన్య కోరారు. పొదిలి నగర పంచాయతీ 5వ వార్డు నేతపాలెం దాసరిగడ్డ, తూర్పుపాలెంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు బండిఅశోక్, బానుప్రసాదు, ఫిరోజ్, మహబూబ్‌బాషా, మహేష్, పయ్యావుల గురునాథం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లిన కృష్ణ చైతన్య గత 58 నెలల్లో ప్రభుత్వ సంక్షేమ లబ్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నేతలు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, జి.శ్రీనివాసులు, కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, గుజ్జుల సంజీవరెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఎస్కే నూర్జహాన్‌బేగం, యక్కలి శేష గిరిరావు, కె.నరసింహారావు, సాయి రాజేశ్వరరావు, గూడూరి వినోద్, పులిగొర్ల శ్రీనివాసరావు, జాకీర్, సింగారెడ్డి వెంకటేశ్వర్లు, కంకణాల రమేష్, మస్తాన్‌వలి, కలశం అంజిరెడ్డి, చిన్న నారాయణ, వెంకటరావు తదితరులు ఉన్నారు.

క్షయ వ్యాధి నివారణపై అవగాహన



మోపాడులో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

కందుకూరు రూరల్: మండలంలోని మోపాడు ప్రాథమిక పాఠశాల, మదనగోపాలపురం ఎస్టీ కాలనీలో బుధవారం క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాచవరం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్‌డీ.జువేరియాభాను మాట్లాడుతూ రెండు వారాలకు మించిన దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, గడచిన మూడు నెలల కాలంలో బరువు తగ్గడం, దగ్గినప్పుడు కళ్లెలో రక్తపు చారలు పడడం వంటివి లక్షణాలు కనిపించిన వారు దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి కళ్లె పరీక్ష చేయించుకోవాలన్నారు. టీబీ సూపర్‌వైజర్ శ్రీమన్నారాయణ, హెల్త్ సూపర్‌వైజర్ ఎం.శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలి



ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ వెంకటనాయుడు

కొమరోలు: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యుడు సారె వెంకటనాయుడు తెలిపారు. కొమరోలులోని పలు వీధుల్లో బుధవారం సాయంత్రం ఆయన ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. వెంకటనాయుడు నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు అందజేస్తూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హులైన వారికి అందించిన నవరత్నాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. వెంకటనాయుడు మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు కంటే ఎక్కువ మెజారిటీతో నాగార్జునరెడ్డిని గెలిపించి ఆదరించాలని కోరారు. ఎంపీటీసీ షేక్ మౌలాలీ, నాయకులు సుబ్రహ్మణ్యం, రమణరెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన ఓబుల్‌రెడ్డిపల్లె నాయకులు

సొంత గూటికి వైఎస్సార్ సీపీ నాయకులు

రాచర్ల: మండలంలోని పాలకవీడు పంచాయతీ పరిధి ఓబుల్‌రెడ్డిపల్లె గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రెండు రోజుల క్రితం తెలుగుదేశం పార్టీ నాయకులు బలవంతంగా వీరిని టీడీపీలో చేర్చగా బుధవారం ఓబుల్‌రెడ్డిపల్లె గ్రామానికి ముఖ్య నాయకుల కలిసేందుకు వచ్చిన మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త కేపీ నాగార్జునరెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన సూర లక్ష్మీరెడ్డి, పందేనబోయిన తిరుమలయ్య, గంగుల చిన్నరాజు, పందేనబోయిన రంగనాయకులు, పి.గోపాలకృష్ణ, ఎగ్గాని శివప్రసాద్, పందేనబోయిన శాయన్న, పెరుగు పెద్ద పులయ్య, పెద్దబాల రంగయ్య, పెద్దరాజు, పెద్దపుల్లయ్య, పిన్నిబోయిన వెంకటేశ్వర్లు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి పార్టీ కండువాలను వేసుకుని వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్టీలో చేరిన ఓబుల్‌రెడ్డిపల్లె గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలను అభినందించారు. జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరంగం, సర్పంచి లతీఫ్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ బెల్లం నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల సీనియర్ నాయకులు సూర స్వామిరంగారెడ్డి, సూర పాండురంగారెడ్డి, ఆకవీడు, చోళ్లవీడు మాజీ సర్పంచ్‌లు సూర పాండురంగారెడ్డి, ముత్యాల మధుసూదన్‌రావు, నాయకులు బద్దెటి ప్రవీణ్‌కుమార్, చిట్టెం మార్క్ పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిక

- ఆహ్వానించిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం: పట్టణంలోని 17వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు షేక్ సలాం ఆధ్వర్యంలో 12 కుటుంబాలు ఎమ్మెల్యే అన్నా రాంబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. మార్కాపురం నుంచి పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గెలుపునకు కృషిచేస్తామని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషేర్ ఆలీ బేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, పార్టీ పట్టణాధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, కరీముల్లా, సయ్యద్ గఫూర్, కోఆప్షన్ సభ్యులు అమీరుల్లాఖాన్, పట్టణ యూత్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మగ్బుల్ బాషా, నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

దాహం తీర్చడం అభినందనీయం

- డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాదరెడ్డి

కురిచేడు: ఎండలు మండుతున్న తరుణంలో వివిధ పనులపై మండల కేంద్రాలకు వస్తున్న ప్రజల దాహార్తి తీర్చాలని సంకల్పించడం అభినందనీయమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక నుసుం సుబ్బారెడ్డి మనుమడు సాయి మణికంఠ పుట్టిన రోజు సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. వినుకొండ రోడ్డులోని యూనియన్ బ్యాంక్ వద్ద శివ పార్వతి ఆటో ఫైనాన్స్ అధినేత దర్గారెడ్డి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిల చేతుల మీదుగా చలివేంద్రాలను ప్రారంభించారు. ఎండలు తగ్గేంత వరకూ చలివేంద్రాలు కొనసాగిస్తామని నిర్వాహకుల పేర్కొన్నారు. ఎంపీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా, ఎంపీటీసీలు బుల్లం వెంకట నరసయ్య, కానాల శివారెడ్డి, కురిచేడు, కల్లూరు సర్పంచ్‌లు కేసన పల్లి కృష్ణయ్య, నక్కా రామకృష్ణ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కె.నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు పోతిరెడి నాగిరెడ్డి, నాయకులు ఊట్ల వెంకటేశ్వర్లు, మేరువ పిచ్చిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, కాశీం షరీఫ్, మహ్మద్ జానీ, మౌలాలీ, కృష్ణ, నరసింహ, జక్రయ్య, నాసరయ్య, రమణయ్య, నారు శ్రీనివాసరెడ్డి, ఇందూరి సుబ్బారెడ్డి, రమణారెడ్డి, బి.గోవిందు, పి.గురునాథం, ఎం.యోగిరెడ్డి, సిద్ధి వెంకటరెడ్డి, మోషే, ముప్వా శ్రీనివాసరావు, పోకూరి సుబ్బారావు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీస్

PSR నెల్లూరు జిల్లా కావలి పట్టణ వాస్తవ్యులైనటువంటి సయ్యద్.అబ్దుల్ రజాక్ గారి కుమారులైన సయ్యద్ రహమతుల్లా మరియు సయ్యద్.కాలీముల్లా గారి వల్ల సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయుట ఏమనగా మార్కాపురం మండలం వేములకోట గ్రామ ఇలాకా లోని S.No : 1134-B, Ac.2-00 Cents విస్తీర్ణం గల భూమి ఇందుకు హద్దులు **తూర్పు:** గట్టి శ్రీనివాసులు భూమి, **దక్షిణం:** డొంక రస్తా, **పడమర:** పెరివేముల. కోటమ్మ గారి భూమి మరియు **ఉత్తరం:** పువ్వాడ. సుబ్బరాయుడు గారి భూమి ఈ భూమి నా క్లయింట్స్ యొక్క పూర్వార్జితమై ఉన్నది 1917 నుంచి నా క్లయింట్స్ యొక్క పూర్వార్జితమై ఉన్నది. నా క్లయింట్స్ ముస్లిం వారసత్వరీత్యా దానిని సంపూర్ణ హక్కులతో పొంది అనుభవించుకొనుచున్నారు మా క్లయింట్స్ యొక్క హక్కులు మరియు స్వాధీనము రెవెన్యూ అధికారులచే గుర్తించబడి వారి పేర్లు రెవెన్యూ రికార్డు అయినటువంటి 1–B, అడంగలలో మరియు web landలో నమోదు చేసి ఉన్నారు. నా క్లయింట్స్‌కు 3061 & 3060 ఖాతా గా నమోదు కాబడి ఉన్నది. **07-08-2021**న నా క్లయింట్స్ ఇరువురు రిజిస్టర్ భాగపంపిణీ చేసుకొని అనుభవంలో ఉన్నారు. కానీ ఇటీవల కర్నూల్ వాస్తవ్యురాలైన సయ్యద్ ఇబ్రహీం భాష గారి భార్య సయ్యద్ రెహానా తన భర్త ద్వారా (Ac.0.67 Cents) గిఫ్ట్ డీడ్ పొంది ఉన్నానని చెప్పి ఆ భూమి తనదని క్లైమ్ చేయుచున్నది. కానీ నా క్లయింట్స్‌కు తప్ప మరే ఎవరికి ఈ భూమి నందు హక్కు లేదు. పై తెలుపబడిన సయ్యద్.రెహానా గారి వద్ద ఎవరైనా లావాదేవీలు జరిపిన డాక్యుమెంట్ పొంది ఉన్న యడల డాక్యుమెంట్ పొందుట జరిగిన ఆ డాక్యుమెంట్ ద్వారా వారికి ఎటువంటి హక్కు అనుభవం రాదని తెలియజేయుచున్నాము. అట్లు కాదని ఎవరైనా డాక్యుమెంట్ పొంది క్లైమ్ చేసిన వారిపై తగు సివిల్ మరియు క్రిమినల్ చర్యలను తీసుకోబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

Station : మార్కాపురం
తేదీ: 20-03-2024.

ఇట్లు :
పైడిమర్రి. రామచంద్ర. MBA, LL.B,
అడ్వకేట్, మార్కాపురం. సెల్: 93920 25215